బొడ్రాయి ప్రతిష్ఠాపన పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సురేఖ

కరీమాబాద్/పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4: అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని లక్ష్మీనగర్‌లో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన పోస్టర్‌ను దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే, కాశీబుగ్గలో నిర్మిస్తున్న సీతారామాంజనేయస్వామి కల్యాణ మండపం డిజైన్‌ను మంత్రి సురేఖ పరిశీలించారు. మ్యాప్‌ను పరిశీలించిన ఆమె ఆలయ కమిటీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.

మంత్రికి కార్మిక సంఘాల వినతి

వరంగల్ : గ్రేటర్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి కొండా సురేఖను ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. కాంగ్రెస్ నాయకుడు మీసాల ప్రకాశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కుమార్, ప్రసాద్, నరేశ్, రవి, నాగరాజు ఉన్నారు.

56వ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

నయీంనగర్, ఫిబ్రవరి 4 : వరంగల్ 56వ డివిజన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్‌లోని సప్తగిరి, ఆర్టీసీ, పరిమళ కాలనీ, జవహర్‌కాలనీ, ఎస్వీఎస్ హోమ్స్‌లో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని గ్రేటర్ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఆయన వెంట కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, నాయకులు ఉన్నారు.

నయీంనగర్ : దివంగత ప్రవీణ్ రాజు మిత్రమండలి ఆధ్వర్యంలో కొమటిపల్లి నిరూప్‌నగర్‌లో ఏర్పాటు చేసిన స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. కాగా, ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.

రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, ఫిబ్రవరి 4 : అండర్ రైల్వేగేట్ జోన్ ప్రాంతంలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎండీ కరీంనగర్ పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న మరమ్మతుల వల్ల సోమ, మంగళవారాలు తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కరీమాబాద్, శివనగర్, రంగశాయిపేట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్ తోట, ఏకశిలానగర్, కాశీకుంట, ఖిలావరంగల్, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, దూపకుంట, స్తంభంపల్లి, వసంతాపూర్, నక్కలపల్లి, లక్ష్మీపురం, భట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్నపేట ప్రాంతాల్లో తాగునీటి సనఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

పోచమ్మమైదాన్/ఖిలావరంగల్, ఫిబ్రవరి 4: క్యాన్సర్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, సీనియర్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ తిప్పని అవినాష్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆరెపల్లిలోని ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గైనకాలజిస్టు డాక్టర్ తిప్పని సుమిత్ర, లయన్స్ క్లబ్‌లు ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ప్రకాశ్ పాల్గొన్నారు. అలాగే, ఖిలావరంగల్‌లో ఆడేపు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సీఈవో మధుసూదన్ ఆధ్వర్యం లో అవగాహన ర్యాలీ, 2కే రన్ నిర్వహించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA.
O.S.No. 799 of 2022
Between:
Namindla Jaypal rep., by G.P.A. ... Plaintiffs
AND
Polsani Prakash Rao & others ... Defendants
NOTICE
To
Palakurthy Sreevani W/o. Burra Bhaskar, Age: 44 Occu: house wife, R/o. H.No. 1-7-1300/1, advocate colony, Hanamkonda.
... Defendant No.5
Please take notice that a case in O.S.No. 799/2022 on the file of Hon'ble Principal Senior Civil Judge at Hanumakonda is filed by the plaintiff herein, against you and others. Whereas the case is posted to 20-02-2024 for your appearance.
Please take notice and appear on 20-02-2024 by 10.30 A.M. before the above Hon'ble court either by person, and through your counsel, failing which the matter will be heard in your absence.
(by order of the Hon'ble court)
Sd/- **MOLUGOORI RANJEETH**
ADVOCATE
H.No. 3-4-506/A, Sudhanagar, Hanamkonda.
Ph: 7799975999, 9848228135.

కేడీసీలో వర్క్‌షాప్

నయీంనగర్, ఫిబ్రవరి 4 : హనుమకొండ కేడీసీ కళాశాలలో కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ రమేశ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీధర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, సాదిక్, సూరిబాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SERVICE

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321488

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTek

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME
I, **BANDA PRABHAKER REDDY** (Old Name), **S/O. BANDA SRINIVAS REDDY,** R/o. H.No. 3-146, Ananthasagar Village, Hasanparthy Mandal, Hanumakonda Dist.- 506371, T.S., India. have Changed My Name as **BANDA PRABHAKAR REDDY** (New Name), **S/o. BANDA SRINIVAS REDDY** and solemnly declare.

WANTED
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అటవీ శాఖలో ఎన్నికల సందడి

- పోటాపోటీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు
- ఇప్పటికే యూనిట్ స్థాయి ఎన్నికలు పూర్తి
- ఆసక్తి రేపుతున్న రాష్ట్ర కమిటీ అధ్యక్షుడి ఎన్నిక
- ఉమ్మడి వరంగల్ నుంచి పోటీలో సాంబూనాయక్

వరంగల్, ఫిబ్రవరి 4 (నమస్తేతెలంగాణ): అటవీ శాఖలో ఎన్నికల సందడి నెలకొంది. కొద్దిరోజుల నుంచి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. మునుపెన్నడూ లేని రీతిలో ఈసారి ప్రాధాన్యం సంతరించుకుంది. వరంగల్ నుంచి కొండా సురేఖ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిథ్యం వహిస్తుండడమే ఇందుకు కారణం. అట వీ శాఖలో కీలకమైన జూనియర్ ఫారెస్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు మూడేళ్లకోసారి జరుగుతున్నాయి. ఈ శాఖలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల ఎన్నికల్లో ప్రతిసారి తీవ్ర పోటీ ఏర్పడుతున్నది. యూనిట్, రాష్ట్రస్థాయిలో యూనియన్లు తమ ప్యానల్ గెలుపు కోసం తలపడుతున్నాయి. ఇప్పటికే యూనిట్ స్థాయిలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ముగిశాయి. అటవీ శాఖలోని భద్రాద్రి జోన్‌లో గల యూనిట్ల ఎన్నికలు కొద్ది రోజుల క్రితం ప్రశాంతంగా ముగిశాయి. ఈ జోన్‌లో వరంగల్-హనుమకొండ, మహబూబాబాద్‌తోపాటు ఇల్లందు, ఖమ్మం, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం యూనిట్లు ఉన్నాయి. వరంగల్-హనుమకొండ యూనిట్ జూనియర్ ఫారెస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జవహర్, కార్యదర్శిగా ధర్మ, కోశాధికారిగా సంతోష్ ఎన్నికయ్యారు. ఒక ఉపాధ్యక్ష పదవి కోసం తీవ్రస్థాయిలో పోటీ జరిగింది. మహబూబాబాద్ యూనిట్ అధ్యక్షుడిగా డిప్యూటీ రేంజ్ అధికారి సాంబూనాయక్ ఎన్నికయ్యారు. కాళేశ్వరం జోన్‌లోని ములుగు-తాడ్వాయి యూనిట్, ఏటూరునాగారం-వాజేడు యూనిట్లకూ తాజాగా ఎన్నికలు జరిగాయి. చివరగా ఆదివారం భూపాలపల్లి యూనిట్ ఎన్నికలు హోరాహోరీగా ముగిశాయి. దీంతో భద్రాద్రి, కాళేశ్వరం జోన్లలో యూనిట్ స్థాయిలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు ముగిసినట్లు అటవీ శాఖలోని యూనియన్లు వెల్లడించాయి. ఈ నెల 10, 11న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీ పడుతున్నారు. ఇంతకు ముందు కామారెడ్డి జిల్లాకు చెందిన మోజం అలీఖాన్ (డీఆర్‌వో) రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన డీఆర్‌వో నాగేంద్రబా బు, మహబూబాబాద్ యూనిట్ అధ్యక్షుడు సాంబూనాయక్ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తలపడుతున్నారు. వీరిద్దరు ఎవరికి వారే తమ యూనియన్ మద్దతుతో గెలిచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ యూనియన్ నేతలతో కలిసి నాగేంద్రబాబు, సాంబూనాయక్ యూనిట్ల నుంచి గెలుపొందిన అసోసియేషన్ ప్రతినిధులను కలుస్తున్నారు. శని, ఆదివారం నాగేంద్రబాబు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఎలాగైనా సాంబూనాయక్‌ను గెలిపించుకోవాలని ఆయనను బరిలో నిలిపిన యూనియన్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు ఏనాడూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎవరూ ఎన్నికవలేదని, ఈసారి వరంగల్ నుంచి కొండా సురేఖ రాష్ట్ర మంత్రి వర్గంలో అటవీశాఖ మంత్రిగా ఉన్నందున సాంబూనాయక్‌ను గెలిపించుకోవాలనే పట్టుదలతో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో సాంబు గెలుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా తమ అసోసియేషన్‌లోని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల మద్దతు కూడగట్టుకోవడంలో తలమునకలయ్యారు. దీంతో అటవీ శాఖలో ప్రస్తుతం జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. రాష్ట్ర అధ్యక్ష పదవి ఈసారి ఎవరిని వరించనుందనేది ఆసక్తి రేపుతోంది.

సాయిలు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం

బాధితులకు ఎమ్మెల్యే కడియం పరామర్శ

ధర్మసాగర్, ఫిబ్రవరి 4 : మండలంలోని ముప్పారం గ్రామంలో ల్యాగ సాయిలు, తాళ్లపల్లి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మాజీ సర్పంచ్ సమ్మక్క, ఎంపీటీ పెద్ది శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్, సాంబరాజు, వెంట్రాజం ఉన్నారు.

సమష్టి కృషితో జాతిని బలోపేతం చేయాలి

మాట్లాడుతున్న డాక్టర్ బండా ప్రకాశ్

న్యూ శాయంపేట, ఫిబ్రవరి 4 : మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా చీఫ్ ప్రమోటర్లు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీలు సమన్వయంతో పని చేసి జాతి ఆర్థిక, రాజకీయ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ కోరారు. హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో నూతన సభ్యత్వాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సంఘాలు జాతి పేరు, ఐక్యతను దెబ్బతీసేందుకు పావులు కదుపుతున్నాయన్నారు. చీఫ్ ప్రమోటర్లకు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

శివనగర్‌లో చోరీ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 4 : శివనగర్‌లో చోరీ జరిగిన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. శివనగర్‌కు చెందిన బూర జ్యోతి, మురళి దంపతులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. డిసెంబర్ 29న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఇంట్లోని 50 తులాల వెండి, రెండున్నర తులాల బంగారు అభరణాలు అపహరణకు గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ డీలర్ మృతి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 4 : చికిత్స పొందుతూ శివనగర్‌కు చెందిన రేషన్ డీలర్ ఆదివారం మృతి చెందాడు. రేషన్ డీలర్ పోతరాజు సతీశ్(48) గత నెల 31న ఇంట్లో బల్లపై పడుకొని నిద్రలో కిందపడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అదుపుతప్పి కారు బోల్తా

హసన్‌పర్తి, ఫిబ్రవరి 4: అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటన ముచ్చర్ల శివారులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పరకాలకు చెందిన మాజీ జడ్పీటీసీ పాడి కల్పన తన భర్త, పిల్లలతో కలిసి ఆదివారం పరకాల నుంచి హనుమకొండకు కారులో వస్తున్నది. ఈ క్రమంలో మధ్యాహ్నం కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కాల్వలో పడింది. గమనించిన స్థానికులు కారులో నుంచి వారిని బయటకు తీశారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

మొరం టిప్పర్ పట్టివేత

ఐనవోలు, ఫిబ్రవరి 4 : అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ తెలిపారు. వనమాలకనపర్తి శివారులోని కెనాల్ నుంచి మొరాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందగా, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, టిప్పర్ యజమాని శివరాత్రి శ్రీకాంత్, డ్రైవర్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై వెల్లడించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

శాయంపేట, ఫిబ్రవరి 4 : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సీఐ మల్లేశ్ అన్నారు. మండలంలోని మైలారంలో పోలీసు జాగృతి కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, కళా బృందం ఇన్‌చార్జి నాగమణి, కళాకారులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్, చిరంజీవి పాల్గొన్నారు.

నర్సింగ్ ఆఫీసర్లకు సన్మానం

నర్సంపేట, ఫిబ్రవరి 4: ఇటీవల ప్రభుత్వం నర్సింగ్ ఆఫీసర్లుగా ఎంపిక చేసిన విపంచి, అరుణను నర్సంపేటలోని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కవి కాసుల రవికుమార్ ఆదివారం ఘనంగా సన్మానించారు. కాసుల శోభ, లక్ష్మీనారాయణ, ఉమ, స్వరూప, రామస్వామి, సునీత పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 4: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిరసన ర్యాలీ వాల్ పోస్టర్‌ను ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ ఆదివారం ఆవిష్కరించారు. ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు, మన్నె నారాయణ, ప్రభాకర్, రాజు, ఏలియా, సౌందర్య, కోమలత, అఫ్జల్‌బీ, స్వరూప పాల్గొన్నారు.

పీఆర్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రహమత్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4: పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం చెన్నారావుపేట అధ్యక్షుడిగా ఎస్‌డీ రహమత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎల్ సంతోష్ తెలిపారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రహమత్‌ను కమిటీ సభ్యులు సన్మానించారు. అలాగే, అసోసియేట్ అధ్యక్షుడిగా వీర్య, ఉపాధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులుగా శంకరయ్య, మంజుల, మహిళా విభాగం అధ్యక్షురాలిగా స్వర్ణలత ఎన్నికయ్యారు.

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుగొమ్మలు

తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

కరీమాబాద్/గిర్మాజీపేట/పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4: కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజలతో కలిసి నిలదీస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, పరదేశి రాజేశ్, మోడెం ప్రవీణ్, బత్తుల కుమార్, మండ శ్యామ్, కొండ రాజు, గోగికార్ రవీందర్ పాల్గొన్నారు. అలాగే, ఉర్సు దర్గా ముగింపు ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి సయ్యద్ యా ఎహిమా పాషాఖాద్రిని నన్నపునేని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణా సుధాకర్ ఇంటి ఆవరణలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు మీరిపెల్లి వినయ్‌కుమార్ ఉన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే నరేందర్ 23వ డివిజన్ కొత్తవాడలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యెలుగం లీలావతీ సత్యనారాయణ, యెలుగం శ్రీనివాస్, డైరెక్టర్ యెలుగం రవిరాజ్, నాయకులు నీలం రాజ్‌కిశోర్, కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిన ఒత్తిడి దూరం

మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్


మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, ఫిబ్రవరి 4 : మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ముగింపు, బహుమతుల ప్రదానం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, స్నేహతత్వం అలవడుతుందన్నారు. అంతకు ముందు సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ధమాన్ జనార్దన్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం పాల్గొన్నారు.

అగ్రంపహాడ్‌లో తల్లులకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

అగ్రంపహాడ్ జాతరలో భక్తుల సందడి

ఆత్మకూరు, ఫిబ్రవరి 4 : అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో ఆదివారం భక్తులు సందడి చేశారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవార్ల గద్దెల వద్ద పుసుపు, కుంకుమ, బెల్లం, కొబ్బరి కాయలు సమర్పించారు. జాతర పరిసర ప్రాంతాల్లో భక్తులు విడిది చేశారు.

ఓసిటీలో వైభవంగా మహాయాగం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4: బాలమానసా మహావిద్యాపీఠం ఆధ్వర్యంలో రుద్ర సహిత శ్రీలలిత మహాత్రిపురసుందరి మహాయాగాన్ని వరంగల్ ఓసిటీలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం మూడు రోజులపాటు చేపట్టిన పలు పూజా కార్యక్రమాలు ముగిశాయి. దశమహావిద్య సహిత మానసాదేవి, ప్రత్యంగిరాదేవి ఉపాసకులు శ్రీలక్ష్మీనారాయణ గురుభవాని సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ యాగంలో కాశీ పీఠాధిపతి పరివార్ దండి స్వామి, మానస పరివార్ ట్రస్ట్ సభ్యులు తత్తరి లక్ష్మణ్, గోరంటల రాజు, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, నెల్లుట్ల పుల్లయ్య, రవి, అరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు.

స్వామివారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఐనవోలు, ఫిబ్రవరి 4: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వారంతపు జాతరకు వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఒగ్గుపూజారులు మేల్కొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అర్చకులు అభిషేకాలు, కల్యాణం నిర్వహించి, రుద్రాభిషేకం చేశారు.

'మానవీయ సమాజం కోసం గద్దర్ కృషి'

కాజీపేట, ఫిబ్రవరి 4 : గద్దర్ సమానత్వం ప్రాతిపాదికన మానవీయ సమాజాన్ని నిర్మించడానికి జీవితాంతం పోరాటం చేశారని తెలంగాణ ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి అన్నారు. కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సన్నాహక సమావేశం జరిగింది. కొండ్ర నర్సింగరావు, దేవులపల్లి రాఘవేందర్, మన్నె బాబురావు, జిలుకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

భావసార్ క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 4: ఉమ్మడి వరంగల్ జిల్లా భావసార్ క్షత్రీయ సమాజ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాజ్ సీనియర్ సభ్యుడు అరండ్‌కర్ రవీందర్ తెలిపారు. అధ్యక్షుడిగా క్షీరసాగర్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా ముదులకర్ అనిల్, కోశాధికారిగా మహేంద్రకర్ భాస్కర్, ఉపాధ్యక్షులుగా మహేంద్రకర్ రాజేశ్, క్షీరసాగర్ అమర్‌నాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డౌలఘర్ రమేశ్, జాయింట్ సెక్రటరీగా గోజె కృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గర్జె రాజేశ్‌కుమార్, డౌలఘర్ సత్యనారాయణ, ఆనంద్‌భోక్రే, ప్రకాశ్, కిషన్, అరెండ్‌కర్ రామ్, శ్యామ్ పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న నాగేశ్వర్‌రావు

'రాజ్యాంగంలో మార్పు రావాలి'

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4: భారత రాజ్యాంగం అల్పసంఖ్యాక వర్గాలకు కల్పిస్తున్న రక్షణ అధిక సంఖ్యాక వర్గాలకు కల్పించడం లేదని, దీనివల్ల హిందూమతం దేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మతమార్పిడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని సీబీఐ మాజీ డైరెక్టర్ మన్నెం నాగేశ్వర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశారదా కృష్ణ సాహితీ సమాజిక సాంకేతిక ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఆదివారం 'భారత రాజ్యాగం-సాంస్కృతిక వికాసం-పరిపాలనా ధోరణులు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాశ్రయం లేకుండా మతాలు మనుగడ సాధించడం లేదన్నారు. హిందూమతానికి రాజ్యాంగం చట్టపరమైన సరైన రక్షణలు కల్పించాలని ఆయన సూచించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల రంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ అష్టావధాని చేపూరి శ్రీరాం, గిరిజా మనోహరబాబు, ఎన్‌వీఎన్ చారి, వరిగొండ కాంతారావు, పాలకుర్తి దినకర్, పల్లేరు వీరస్వామి, అమరవాది రాఘవ, కృష్ణారావు, రామేశ్వర్‌రరాజు, అడ్లూరి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఫారం అందజేస్తున్న రాజ్‌కుమార్

నర్సంపేట, ఫిబ్రవరి 4: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని దుగ్గొండి ఎన్నికల బీఆర్ఎస్ ఇన్‌చార్జి శానబోయిన రాజ్‌కుమార్ కోరారు. దుగ్గొండి మండలకేంద్రంలో ఆదివారం జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2020లోగా ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు రాజు కొల్లూరి విజయమోహన్, రంగారావు, సింగతి కార్తీక్, ప్రమోద్, బాలకృష్ణ, విజేందర్, శంకర్, శ్రావణ్, రమేశ్ పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4 : ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వరంగల్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, విద్యాశాఖపై అనధికార వ్యక్తుల పెత్తనాన్ని నిలువరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11, 12 తేదీల్లో ఖమ్మం జిల్లా నయాబజార్ హైస్కూల్‌లో జరుగనున్న విద్య, వైజ్ఞానిక మహాసభలను ఉపాధ్యాయులు సంఘాలకతీతంగా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకుడు అజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షులు జే స్వామి, జీ లక్ష్మీపతి, ఈదులు, వీరస్వామి, బైరి స్వామి, అశోక్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నర్సంపేట, ఫిబ్రవరి 4: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాకాల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం జర్నలిస్టులు దొంతిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇండ్ల స్థలాలతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. గతంలో కేటాయించిన భూమిని మెడికల్ కాలేజీకి ఇచ్చినందున జర్నలిస్టులకు మరో చోట స్థలం కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

గొడవకు దిగిన వారిపై చర్య తీసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీపీ తిరుపతిరెడ్డి

శాయంపేట, ఫిబ్రవరి 4 : మండల సభకు వచ్చి డబ్బులు ఇవ్వాలని గొడవకు దిగిన ముగ్గురిపై ఫిర్యాదు చేసినా పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం తన చాంబర్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ అమరేందర్‌రెడ్డి, అతడి భార్య అర్చనకు గత నవంబర్‌లో రూ.5.30లక్షలకు చెక్కు ఇచ్చానన్నారు. తర్వాత వారిని ఎప్పుడూ నేరుగా కలువలేదని, బెదిరించలేదన్నారు. కేవలం రాజకీయంగా కుట్ర చేసేందుకు కాంగ్రెస్ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారిని వెంటేసుకుని మండల సభలోకి వచ్చి తనపై దౌర్జన్యం చేశారన్నారు. తాను డబ్బులివ్వడం వ్యక్తిగత విషయమని, బయట చూసుకుందామని చెప్పినా వినకుండా సభలోకి వచ్చి ప్రొటోకాల్‌ను ఉల్లంఘించడం సమంజసం కాదన్నారు. ముగ్గురిపై ఎస్సై దేవేందర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే సీపీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. పీఏసీఎస్ చైర్మన్ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, లక్మారెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహనాలు నిలుపొద్దు

దామెర, ఫిబ్రవరి 4 : మేడారం జాతర దృష్ట్యా వరంగల్-భూపాలపట్నం జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేయొద్దని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఆదివారం ఓగులాపురం సైలానీబాబా, దామెర క్రాస్ వద్ద రహదారిపై వాహనాలను పార్కింగ్ చేసిన వారికి అవగాహన కల్పించారు. మేడారం వెళ్లే వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదని, భక్తులకు అసౌకర్యం కలుగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టిన్నట్లు తెలిపారు. రహదారిపై వాహనాలను నిలిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 4 : పాతికేళ్ల తర్వాత ముల్కనూరులోని ఎస్ఆర్‌కే లీడ్ పాఠశాల 1996-1997 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ముల్కనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆనాటి గురువులు కోడూరి సరోజన, రాంరెడ్డి, కిషన్‌రెడ్డి, కృష్ణమూర్తి, రఘు కిశోర్, రాములును, అలాగే, సుంచు పద్మ, వనపర్తి సునీత, గిరబోయిన శ్రీనివాస్, ఆర్మీలో పనిచేస్తున్న శ్రీరామోజు కృష్ణ, రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది గండు శ్రీనివాస్‌ను సన్మానించారు.